మీరు అనేక పర్యాయాలు మయూరి పత్రిక ద్వారా పలువురు పాఠకుల ప్రశ్నలకు జవాబుగా పదే పదే చెబుతూ వచ్చారు. కాని నేను హస్తప్రయోగం జరిపిన ప్రతిసారి మూత్ర విసర్జన సమయంలో మంట పుడుతుంది. ఇది హస్తప్రయోగానికి సంబంధించిన వ్యాధా లేక మరేదైనా క్రమబంధమైన వ్యాధా?

● హస్తప్రయోగం గురించి గతంలో ఎంతో మంది పాఠకులు ఎన్ని ప్రశ్నలువేసినా అవన్నీ కేవలం 'హస్తప్రయోగంవల్ల నపుంసకత్వం వస్తుందా, నరాల బలహీనత కలుగుతుందా, నేను వివాహానికి పనికివస్తానా, నా పురుషాంగం చిన్నదవుతోంది ఏం చేయమంటారు?' వంటివే కావున అటువంటి ప్రశ్నలన్నింటికీ అపోహలు తొలగించడం కోసం 'హస్తప్రయోగంవల్ల— హాని కల్ల' అని చెప్పడం జరిగింది.

**● హస్తప్రయోగం వల్ల మూత్ర విసర్జన సమయంలో మంట పుట్టడం జరుగుతుంది. అది కేవలం రెండు మూడురోజులుండి దానంతట అదే తగ్గిపోతుంది.**

ఎందుకంటే పైన చెప్పిన ప్రశ్నలన్నీ కేవలం కొందరు మిడిమిడి వైద్యజ్ఞానం గల ప్రబుద్ధులు వేసిన తప్పుడు ప్రచారంవల్ల ఎందరిలోనో తమకు తెలియకుండానే ఉన్న భయాలవల్ల వచ్చినవే! కాని హస్తప్రయోగం వల్ల మూత్రంలో మంట పుట్టడమనేది నిజంగా జరుగుతుంది. అది కేవలం ఒకటి రెండు రోజులుండి దానంతట అదే నయమవుతుంది. దానికి ఏ మందులు వాడనవసరం లేదు. ఏమాత్రం కంగారుపడనవసరం లేదు. కనీసం మీరొక్కరైనా హస్తప్రయోగంవల్ల వచ్చే ఒక సరైన, నిజమైనలక్షణం గురించి ఇన్నాళ్ళకు అడిగారు.

లేకపోతే ఎప్పటిలాగే హస్తప్రయోగంవల్ల అపోహలకు సంబంధించిన ప్రశ్నలే చదివినవే చదువుతూ, అందరికీ అటు జవాబు ఇవ్వలేక, అన్ని ప్రశ్నలకు వెరసి ఒకే జవాబులాగా 'హస్తప్రయోగంవల్ల—హానికల్ల' అనే వాక్యం చెప్పడం జరిగింది.

■

మినీకథ

# ఉద్యోగ ప్రయత్నం

పెళ్ళయిన సంవత్సరం...

డియర్.. డాడీ.. ఇక్కడ నేనూ, మీ అల్లుడుగారు కులాసా. ఆయన నన్ను బాగానే చూసుకుంటున్నారు. మీరు చెప్పినట్టు నేను కూడా ఏదో ఒక జాబ్ వేస్తాను. కాలక్షేపంగా వుంటుంది. ఇలాంటి మహానగరాలలో భార్యాభర్తలు యిద్దరూ ఉద్యోగం వేయకపోతే చాలా కష్టం. అల్లుడుగారు కూడా నా జాబ్ గురించి తీవ్రంగా ప్రయత్నాలు వేస్తున్నారు. తెలిసిన వాళ్ళనందరినీ అడుగుతున్నారు. జాబ్ వచ్చిన వెంటనే రాస్తాను.

ఇట్లు మీ
దేవి

పెళ్ళయిన మరుసటి సంవత్సరం.....

డియర్ .... డాడీ .. నేనూ, మీ అల్లుడుగారు కులాసా. మీ అల్లుడు గారు నా జాబ్ గురించి విశ్వ ప్రయత్నాలు వేస్తున్నారు. రెండు, మూడు ప్రయివేట్ కంపెనీలలో యింటర్‌వ్యూ దాకా వచ్చి జారిపోయింది. ఏమైనా ఆయన తన పట్టుదల వదలలేదు. మీరు, అమ్మ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి.

ఇట్లు మీ
దేవి

ఆపై సంవత్సరం...

డియర్ డాడీ... నేనూ, మీ అల్లుడు బాబు, చైతన్య కులాసా. చైతన్య గాడికి రెండు పళ్ళు వచ్చాయి. బాగా అల్లరి చేస్తున్నాడు. తాతా అంటున్నాడు. అన్నట్టు అల్లుడిగారు నా "ఉద్యోగ ప్రయత్నాలు" వేస్తూనే వున్నారు ఇంకా ఎక్కడా దొరకలేదు. అందరి! అడిగానని చెప్పండి.

ఇట్లు వీ
దే:

నిజమే!: ఈ వ్యవస్థలో రాని వుద్యోగం కోసం ఎదురు చూసే దేవి లాంటి మధ్యతరగతి గృహిణులెందరో.. కాలచక్రం ఆగకుండా తిరుగుతూనే వుంటుంది. కానీ మనం నింపి పోస్టు చేసిన దరఖాస్తు ఫారం మాత్రం ఒక్క అంగుళం కదలదు. తన కాళ్ళ మీద తాను నిలబడదామనుకునే నిరుద్యోగికి ఉపాధి కల్పనా కార్యాలయం నుంచి "కాలు" రాదు. "ఆమ్యామ్యా" అర్పిస్తేనే అనుకున్న పనికాదు. అందుకే కాబోలు ఓయువకవి— "రూపాయి బిళ్లలాంటి కళ్ళు కలిగుంటేనో వుద్యోగం మనకంట పడే పరమాణువు" అని అన్నాడు.

— బి. వెంకటేశ్వరరావు

